# సీఎం కేసీఆర్‌తోనే ఆదివాసీ గ్రామాల అభివృద్ధి

- బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్



భీంపూర్ మండలంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్, నాయకులు

భీంపూర్, నవంబర్ 19 : ఆదివాసీ గ్రామాలను అభివృద్ధి చేసింది సీఎం కేసీఆర్ అని బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ గుర్తు చేశారు. ఆదివారం భీంపూర్, గుంజాల గ్రామాల్లో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రచారం చేశారు. అంతకుముందు ఆయన హనుమాన్ మందిరంలో పూజలు చేశారు. జాదవ్ అనిల్, నాయకులకు కొలాం గిరిజనులు ప్రత్యేక దండారీ డప్పువాయిద్యాలు, నృత్యాలు, మంగళహారతులతో స్వాగతం పలికారు. అనంతరం సభలో ఆయన మాట్లాడారు. గుంజాల కొలాం రైతుల స్వాధీనంలో ఉన్న సాగు భూములకు పట్టాలు వచ్చేలా కృషి చేస్తానన్నారు. చనాకా కోర్ట బ్యారేజీకి సంబంధించిన పిప్పల్‌కోటి రిజర్వాయర్ సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు . బీఆర్ఎస్ ప్రభుత్వం ఆదివాసీ సంస్కృతీ సంప్రదాయాలకు పెద్దపీట వేసిందని గుర్తు చేశారు. ఎంపీగా ఉన్న సోయం బాపురావు ఆదివాసీలకు చేసింది ఏమి లేదన్నారు. బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ఇస్తున్న మోసపూరిత హామీలను నమ్మవద్దన్నారు. కారు గుర్తుకు ఓటేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే గుంజాల గ్రామాన్ని బీఆర్ఎస్ సర్కారు కొత్త పంచాయతీ చేసి అభివృద్ధి చేసిందని అన్నారు. కాంగ్రెస్, బీజేపీలు బీఆర్ఎస్ గెలుపు నిజాన్ని జీర్ణించుకోలేకపోతున్నాయన్నారు. డాక్టర్ వన్నెల అశోక్ మాట్లాడుతూ టికెట్ ఇస్తామని తనను మోసం చేసిన కాంగ్రెస్ సామాన్య గిరిజనులకు ఏమి చేస్తుందని వివరించారు. జడ్పీటీసీ కుమ్ర సుధాకర్ గోండీ ,కొలామిలో బీఆర్ఎస్ పథకాలు వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా ప్రతినిధి, వైస్ ఎంపీపీ గడ్డం లస్మన్న, బీఆర్ఎస్ మండల కన్వీనర్ మేకల నాగయ్య, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ బక్కి గోవర్ధన్‌యాదవ్, పీఏసీఎస్ డైరెక్టర్ ఏనుగు అశోక్‌రెడ్డి ,రైతు బంధు సమితి అధ్యక్షుడు అనిల్, సర్పంచ్‌లు ఆత్రం లలిత–పైకు, మడావి లింబాజీ, బాదర్, కేమ ప్రమీల, హనుమద్దాసు, కృష్ణ, ఎంపీటీసీలు, నాయకులు బక్కి సురేందర్‌యాదవ్, జహూర్‌అహ్మద్, నరేందర్‌యాదవ్, ధరమ్‌సింగ్, ముకుంద సంతోష్, ఎం కల్పాప్‌యాదవ్, గుండావార్ ప్రకాశ్, కపిల్, ఆకటి నరేందర్‌రెడ్డి, కళ్లెం శ్రీనివాస్‌రెడ్డి ,శంకర్, మేకల స్వామి, వంశీ, శ్రీను, దేవన్న, టెకాం బోను, షేక్ అఫ్రోజ్, నితిన్, వినోద్, వివిధ గ్రామాల కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి మద్దతుగా బీఆర్ఎస్‌లో చేరికలు



బోథ్ : గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్

బోథ్, నవంబర్ 19 : సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు నచ్చి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని బోథ్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, మాజీ ఎంపీ నగేశ్ అన్నారు. ఆదివారం బీజేపీ పట్టణ యువ నాయకులు తూం సూర్యం, నాయకులు మండల కేంద్రంలో బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ సమక్షంలో పార్టీలో చేరారు. వారికి జాదవ్ అనిల్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ తుల శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్‌కు పథకాలు అందాయని సంతోషంగా చెబుతున్న టైలర్



బోథ్ : ప్రజలకు బీఆర్ఎస్ మ్యానిఫెస్టో గురించి వివరిస్తున్న నాయకులు



గుడిహత్నూర్ : వైజాపూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# కాంగ్రెస్‌కు ఓటేస్తే.. కటిక చీకట్లే

- మాజీ ఎంపీ నగేశ్
- నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం



బజార్‌హత్నూర్ : ధరంపూరిలో గ్రామస్తులతో మాజీ ఎంపీ నగేశ్

బజార్‌హత్నూర్, అక్టోబర్19 : కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కటిక చీకట్లేనని, బీఆర్ఎస్‌కు ఓటేసి గెలిపిస్తే అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతుందని బోథ్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, మాజీ ఎంపీ నగేశ్ అన్నారు. ఆదివారం మండలంలోని హర్కాయి, న్యూఅనంతపూర్, అనంతపూర్, టెంబి, మాజారం తండా, ధరంపూరి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు వివరిస్తూ ఎన్నికల మ్యానిఫెస్టో పత్రాలు పంపిణీ చేస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ నగేశ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న 24 గంటల కరెంట్ కవాలా మాయ మాటలు చేప్పే కాంగ్రెస్ మూడు గంటల కరెంట్ కావాలా ప్రశ్నించారు. ఎక్కడ ఆపార్టీ అధికారంలోకి వచ్చినా, అక్కడ విద్యుత్ వ్యవస్థను దెబ్బతీయడమే ప్రధాన లక్ష్యమన్నారు. బీఆర్ఎస్ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్‌ను ప్రజలు ఎంతగానో ఆదరిస్తున్నారని పేర్కొన్నారు. కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెంకన్న, నాయకులు నానం రమణ, గణేశ్, చిల్కూరి భూమయ్య, కొత్త శంకర్, చట్ల ఉత్తమ్, భోజన్న, మడిగే రమణ, కైలాస్, భగత్ వినోద్, ప్రేందాస్, తదితరులు పాల్గొన్నారు.

### గడపగడపకూ ప్రచారం

బోథ్, నవంబర్ 19 : మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఎలుక రాజు, బీఆర్ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ ప్రవీణ్ మెడిచెల్మ, మైనార్టీ ప్రెసిడెంట్ రఫీ, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ రమణ గౌడ్, దాస్ తుకారాం, నర్సయ్య, బీసీ సెల్ ప్రెసిడెంట్ రమణ, ముబారక్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### గుడిహత్నూర్ మండలంలో..

గుడిహత్నూర్, నవంబర్ 19 : మండలంలోని వైజాపూర్, జీడిపల్లె, గోపాల్‌పూర్, కమలాపూర్ గ్రామంలో నాయకులు గడపగడపకూ వెళ్లి కారు గుర్తుకు ఓటేసి బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్‌ను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు జీ తిరుమల్‌గౌడ్, ఆడె శీల, రమేశ్, జంగు, వెంకట్‌రావ్, సుధాకర్‌రెడ్డి, ప్రతాప్, భీంరావ్ పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

నేరడిగొండ, నవంబర్ 19 : బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని పార్టీ మండల కన్వీనర్ అల్లూరి శివారెడ్డి అన్నారు. మండలంలోని వాంకిడి, కొర్టికల్, లింగట్ల గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గం అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ విశాల్‌కుమార్, ఉప సర్పంచ్ ఫయాజ్, నాయకులు రాథోడ్ రాజశేఖర్, శ్రీకాంత్, సురేందర్, రఫీ, ప్రతాప్‌సింగ్ పాల్గొన్నారు.

### అన్నపూర్ణ పథకంతో సన్నబియ్యం అందిస్తాం

తాంసి, నవంబర్ 19 : రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం గెలిచిన వెంటనే అన్నపూర్ణ పథకంతో తెల్ల రేషన్ కార్డులందరికీ సన్నబియ్యం పంపిణీ చేస్తామని జడ్పీటీసీ తాటిపల్లి రాజు అన్నారు. మండలంలోని గోట్కూరి, బండల్‌నాగాపూర్, సావర్గాం గ్రామాల్లో ఎంపీపీ మంజులాశ్రీధర్‌రెడ్డితో కలిసి ప్రచారం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు గంగుల వెంకన్న, మునేశ్వర్ భారత్, బీఆర్ఎస్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, రజినీకాంత్ రెడ్డి, నారాయణ, నాగారెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ధనుంజయ్, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు దయానంద్ పాల్గొన్నారు.

### జాదవ్ అనిల్‌కే మద్దతు

భీంపూర్, నవంబర్ 19 : గుంజాల గ్రామస్తులు సీఎం కేసీఆర్ చేసిన ప్రగతి, సంక్షేమ ఫలాలు కొనసాగడానికి వందశాతంగా బీఆర్ఎస్ అభ్యర్థి జాదవ్ అనిల్‌కే మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు. ఆదివారం నిర్వహించిన సభలో సర్పంచ్ ఆత్రం లలిత పైకు, నాయకులు బోను, రామేశ్వర్, సోయం కాంతారావు, మహాజన్, పటేండ్లు పాల్గొన్నారు.



నేరడిగొండ : వాంకిడిలో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



బోథ్ : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## మాకు పథకాలు అందాయి

భీంపూర్, గుంజాల గ్రామాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్‌జాదవ్ ఇంటింటి ప్రచారం చేశారు. అందరితో కలివిడిగా మాట్లాడుతూ పథకాల గురించి వివరించారు. ఈ క్రమంలో టైలరింగ్ వృత్తితో జీవిస్తున్న పవార్ విలాస్ తమకు ముగ్గురు కూతుర్లు, ఇద్దరు కొడుకులని చెప్పాడు. ఒక కూతురికి కల్యాణలక్ష్మి అందిందని, తల్లికి పింఛన్ వస్తున్నదని ,బీఆర్ఎస్ సర్కారు విద్యావిధానాలతోనే కుమారులు, కుమార్తెలను బాగా చదివించగలిగానన్నారు. కుమారులు హైదరాబాద్‌లో ప్రైవేట్‌లో ఉద్యోగాలు చేస్తూ సంతోషంగా ఉన్నారని వివరించారు. మరింత అభివృద్ధికి తప్పక కారు గుర్తుకే ఓటేస్తామన్నారు. అలాగే భీంపూర్ అంగడిలో అనిల్ జాదవ్ కలియతిరుగుతూ ప్రచారం చేశారు.

–ఆదిలాబాద్ ఫొటోగ్రాఫర్, నవంబర్ 19